www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 28 జులై 2023



ఫ్యామిలీ పెన్షనర్లకు ఈకేవైసీ తప్పనిసరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 31వ తేదీ లోపు ఈకేవైసి తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని చిత్తూరు జిల్లా ఖజానా అధికారి యం.రామచంద్ర తెలిపారు. చిత్తూరుజిల్లా పరిధిలో సర్వీస్, ఫ్యామిలి పెన్షన్ పొందుతున్న ప్రతి ఒక్కరు కచ్చితంగా ఈ కేవైసి చేసుకోవాలన్నారు. సిఎఫ్ఎంఎస్ ఐడి, ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్‌ను తీసుకొని చిత్తూరు ఉప ఖజానా కార్యాలయంలో ఈకేవైసి చేసుకోవాలని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ పొందాలంటే ఈ కేవైసి తప్పనిసరి అని తెలిపారు. శనివారం, ఆదివారాల్లో సెలవు దినములైన కూడా చిత్తూరు ఉపఖజానా కార్యాలయం పనిచేయును. కావున ఈ అవకాశాన్ని ఈ కేవైసి చేసుకొని సర్వీస్, ఫ్యామిలి పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



తిరుపతిలో భారీ ర్యాలీ..



శ్రీకాళహస్తిలో..

అటవీ కార్మికుల పోరాటం చారిత్రాత్మకం

వెల్లువెత్తిన సంఘీభావం


తిరుపతిలో..


నాయుడుపేటలో..


పుత్తూరులో..

- తిరుపతి సభలో అఖిలపక్షం మద్దతు
- టిటిడి పట్టించుకోకపోతే ఉద్యమం ఉధృతం
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుపతి సిటి, యంత్రాంగం

తిరుపతిలో... అటవీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనం నుంచి వందలాది కార్మికులు శాంతియుతంగా, వర్షంలో తడుస్తూనే కిలోమీటర్ దూరం నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు సంఘీభావంగా పాల్గొన్నారు. అఖిలపక్షం నాయకులు అండగా నిలిచారు. టిటిడి డిఎఫ్ఒ కార్యాలయం ముందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కార్మికులు పస్తులతో దీక్షలు చేస్తుంటే, టిటిడి ఉన్నతాధికారులకు అన్నంఎలా సహిస్తుందని ప్రశ్నించారు. టిటిడిలో అమానవీయ పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. మొన్నటికి మొన్న అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు ఆందోళన చేశారని, నిన్న విద్యుత్ కార్మికులు ఆగస్టు 10 నుంచి విధులు బహిష్కరిస్తామని ప్రకటించారని, ఆగస్టు మొదటి వారంలో మున్సిపల్ కార్మికలుఉ పోరాబాట పట్టనున్నారని తెలిపారు.

కేంద్రంలో నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంటే, జగన్ సర్కార్ తామేమీ తక్కువ కాదని కార్మిక ద్రోహిగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు పెద్దఎత్తున హామీలిచ్చిన జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అన్నీ బుట్ట దాఖలు చేసిందన్నారు. కార్మికులంతా ఏకమై ముఖ్యమంత్రి ఇంటికి కరెంట్, నీటి సౌకర్యం లేకుండా చేస్తామని హెచ్చరించారు. అటవీ కార్మికులు ఇప్పటివరకూ ఎంతో సహనంగా ఉద్యమించారని, ఇకపై సిఐటియు అండతో మరింత ఉధృతం చేస్తారన్నారు. అటవీ కార్మికులను పర్మినెంట్‌చేసే వరకూ పోరు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పర్మినెంట్‌చేస్తామని హామీ ఇచ్చి, నాలుగున్నరేళ్లయినా హామీని అమలు చేయలేదన్నారు. నిత్యం ప్రమాదాలతో సహజీవనం చేసే అటవీ కార్మికుల్లో కాళయ్య విధి నిర్వహణలో సజీవ దహనమయ్యాడని, అనేకమంది అలర్జీలతో అనారోగ్యం పాలయ్యారని గుర్తు చేశారు. క్రూరమృగాలు వెంటాడుతున్నా తిరుమల పచ్చదనం కోసం పాటు పడుతూనే ఉన్నారన్నారు. టిడిపి నాయకులు పులివర్తి నాని, సుగుణమ్మ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వీలైనంత తొందరగా ఫారెస్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు హామీ ఇస్తున్నామని చెప్పారు. సిపిఐ నాయకులు రాధాక్రిష్ణ మాట్లాడుతూ అర్హత కలిగిన 200 మంది కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమన్నారు. వెయ్యి రోజుల పొడవునా పోరాటం చేయగలిన సత్తా వామపక్షాలకు మాత్రమే ఉందని అటవీ కార్మికులు నిరూపించారన్నారు. ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ వెయ్యి రోజుల కార్మికుల పోరాటం వ్యర్థం కాదన్నారు. సగం మందిని పర్మినెంట్‌చేసి, సగం మందిని కార్పొరేషన్‌లో కలపడం వివక్షకు నిదర్శనమన్నారు. జనసేన నాయకులు రాజారెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు తిరుమలలో అడుగు పెట్టినప్పటి నుంచి కొండకు అరిష్టం పట్టుకుందన్నారు. పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆగస్టులో తిరుపతిలో సభ నిర్వహిస్తామని వెల్లడించారు. పోస్టల్ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతుల నిరసనకు సాక్షాత్తు ప్రధానమంత్రే దిగి వచ్చారని, వారి పోరాటంతో బాటే ప్రారంభించిన అటవీ కార్మికుల నిరసనను టిటిడి విస్మరించడం శోచనీయమన్నారు. ఐఎన్‌టియుసి నాయకులు రత్నకుమార్, కాంగ్రెస్ నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, టిఎన్‌టియుసి నాయకురాలు సింధూజ సంఘీభావం ప్రకటించారు.

'వేలాది కోట్ల బడ్జెట్ ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో... కనీస వేతనం కోసం టిటిడి ఫారెస్టు కార్మికులు వెయ్యి రోజులుగా రిలే దీక్షలు చేస్తూనే ఉన్నారు.. కార్మికుల పోరాటం టిటిడి చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోయింది తప్ప ఐఎఎస్, ఐపిఎస్‌ల మనస్సు మాత్రం కరగలేదు.. ప్రతిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ, టిటిడి బోర్డులో కార్మికులకు అనుకూలంగా చేసిన తీర్మానం అన్నీ బుట్టదాఖలే అయ్యాయి.. బ్రిటీష్ వారికి తామేమీ తీసిపోమన్నట్లుగా టిటిడి ఉన్నతాధికారులు సైతం విభజించి పాలించారు.. జూనియర్లను అందలమెక్కించారు.. సీనియర్లను రోడ్డుపాలు చేశారు.. ఏమి వీరు చేసిన తప్పు అంటే ఎర్రజెండా నీడలో కనీస వేతనం కోసం, ఇచ్చిన హామీ అమలు కోసం న్యాయబద్ధంగా పోరాడటమే.. నాలుగున్నరేళ్ల కాలంలో కార్మిక వ్యతిరేకంగా ముద్ర వేసుకున్న జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఒక్కటయ్యారు. టిటిడి ఫారెస్టు కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా, తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లోనూ మద్దతుగా ధర్నాలు నిర్వహించారు. 'మేమున్నామని.. మీకేం కాదని' నినదించారు.

కోర్టుల్లో న్యాయం జరిగేలా చూస్తాం : న్యాయవాదులు

వీరి పోరాటానికి సీనియర్ న్యాయవాదులు, ఐలు సంఘం నాయకులు చల్లా వెంకటయ్య, హేమచంద్రారెడ్డి, క్రాంతి చైతన్య, దేవరాజులు, ప్రసన్న, మురహరి, మురళి తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్మికుల పక్షాన తమ వాదన వినిపించి, కోర్టుల్లో సైతం న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

టిటిడి డిఎఫ్ఒకు వినతి..

సిఐటియు నాయకులు అఖిలపక్షం నేతలతో కలిసి టిటిడి డిఎఫ్ఒను కలిసి కార్మికుల సమస్యను మరోసారి విన్నవించారు. స్పందించిన టిటిడి డిఎఫ్ఓ మరోసారి ఈవో దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

బిఎన్ కండ్రిగలో... తహశీల్దార్ భార్గవికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రమణయ్య, కల్యాణ్,యశోద పాల్గొన్నారు.

కెవిబిపురంలో.. సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడి నాయకురాలు రాజేశ్వరి, రైతుసంఘం మండల కార్యదర్శి శంకరయ్య, విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు బాలక్రిష్ణయ్య, పూర్ణమ్మ, శివశంకరి, భారతి, దేవి, రమణమ్మ పాల్గొన్నారు.

నాయుడుపేటలో... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అర్జీ సమర్పించారు. సిఐటియు నాయకులు ఎస్.ముకుంద, ముఠా వర్కర్స్ నాయకులు కృష్ణయ్య, మురళి, మహేష్, నాగరాజు, రఫీ, రియాజ్, చిన్నయ్య పాల్గొన్నారు.

గూడూరులో... ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సురేష్, జోగి శివకుమార్, బి.గోపి, ఎ.ప్రసాద్, శేఖరాచారి, బి.ప్రసాద్, బి.అంకయ్య, టి.వెంకటరామిరెడ్డి, బి.ప్రభావతి, ఆర్.సుబ్బమ్మ, ఎస్.గిరి, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్... సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, కెఆర్ సుబ్రమణ్యం, పిళ్లై సుధాకర్, రమేష్, కృష్ణమూర్తి, కుమార్, గోవిందస్వామి, ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

నాగలాపురంలో... ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సంఘీభాంగా నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, సిఐటియు మండల కార్యదర్వి మురగేష్ మాట్లాడుతూ టిటిడి ఫారెస్టు కార్మికలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. తహశీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మురగేష్, దినమణి, బాలాజీ, సుబ్బమ్మ, పద్మ, దక్షిణామూర్తి, గౌసియా, సుమతి, సబీనా పాల్గొన్నారు. పిచ్చాటూరులోనూ దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ సుదర్శనంకు వినతిపత్రం అందించారు.

పాకాలలో.. సిఐటియు నాయకులు మధుసూదన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

శ్రీకాళహస్తిలో... సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద టిటిడి అటవీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అయిన వారికి ఆకుల్లో, కానివారికి కంచాల్లో అన్న చందాన టిటిడి యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

వరదయ్యపాలెం... కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరుణాచలం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్మికులతో కలిసి గురువారం సంఘీభావం ప్రకటించారు. గౌస్‌బాష, శాంతి, దివ్య, గౌరి, రుక్మిణి, లక్ష్మీదేవి, శారద, ప్రమీల పాల్గొన్నారు.

రేణిగుంటలో.. చెక్‌పోస్టు సర్కిల్ వద్ద ఆటో కార్మికులతో నిరసన తెలిపారు. కరకంబాడి పంచాయతీలోని తారకరామనగర్ సుందరయ్యకాలనీ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టి.నరసింహారెడ్డి, సత్యశ్రీ, రాజశేఖర్, సుజాత, శివానందం, ఒ.వెంకటరమణ, జీవన్ ఆటోస్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


సూళ్లూరుపేటలో...అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘీభావం ప్రకటించారు. సిఐటియు నాయకులు బి.పద్మనాభయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సంపాదన ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో చిరు వేతన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. రమణయ్య, లక్ష్మయ్య, రాజబాబు, రమణయ్య, రఘున్న, విజయ పాల్గొన్నారు.



గూడూరులో..




కెవిబిపురంలో..


నాగలాపురంలో..


రేణిగుంటలో..



సూళ్లూరుపేటలో..


సత్యవేడులో..

చేనేత కళలను ప్రోత్సహించాలి



ప్రజాశక్తి- చిత్తూరు టౌన్: భారతీయ సంస్కృతికి చిహ్నమైన చేనేత కళల ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చిత్తూరు ఆర్డీవో రేణుక అన్నారు. కళాభారతి హస్తకళల సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సీఎం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హస్త కళల మేళాన ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆమె మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత హస్త కళాఉత్పత్తుల్ని ఒక్కచోట మేళాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాకారులను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మేళాలో కలంకారీ, కొండపల్లి ఉత్పతులు ఉన్నాయని, ఆగస్టు 15వ తేదీ వరకూ కొనసాగుతుందని నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు.

నిరాశ్రయులకు బ్యాంకు ఖాతా పుస్తకాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గహంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ నిరాశ్రయులకు పొదుపు, ఆర్థిక ఎదుగుదలకు ఉచితంగా బ్యాంకు ఖాతా పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం కమిషనర్ కుమారుడు కార్తీక్ 8వ పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయులకు అన్నదానం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయులకు ప్రభుత్వ పథకాలు, పొదుపు ఆర్థిక ఎదుగుదలకు ఇండియన్ బ్యాంక్ ద్వారా ఉచితంగా బ్యాంక్ ఖాతాలు తెరచి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ బ్యాంక్ అకౌంట్స్ వల్ల ప్రభుత్వ పథకాలను పెన్షన్ ఇతర ఆర్థికఅవసరాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే తన కుమారుడు కార్తీక్ 8వ జన్మదిన సందర్భంగా నిరాశ్రయులందరికీ అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వసతి గహనిర్వాహకులు పి.జోసెఫ్ రాజ్, కమీషనర్ భర్త హేమంత్ సూర్య, సీఎం గోపి, వసతి గహ సిబ్బంది ప్రమీల, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆగిన శ్రీనివాససేతు పనులు

మృతులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో
రూ.50 లక్షల చొప్పున ఇవ్వాలన్న సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి ఫ్లై ఓవర్ శ్రీనివాస సేతు పనుల్లో అపశృతి చోటు చేసుకున్న ఘటనలో ఇద్దరు వలస కార్మికులు మృతిచెందిన విషయం విదితమే. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైల్వేఓవర్ బ్రిడ్జిపై జరుగుతున్న పనుల్లో బుధవారం అర్ధరాత్రి ప్రీకాస్ట్ సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై ఏర్పాటు చేసే క్రమంలో బీహార్, పశ్చిమబెంగాల్ వాసులు ఇద్దరు మృతిచెందారు. శరీరాలు మొత్తం నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రస్తుతం శ్రీనివాస సేతు పనులు చివరి దశ జరుగుతున్నాయి. నెలాఖరుకల్లా పూర్తవ్వాలన్న ఒత్తిడి వీరిపై ఉంది. 70 టన్నుల ఓ సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై ఏర్పాటు చేసే పనులు జరిగాయి. భారీ క్రేన్‌తో సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై నిలబెట్టే క్రమంలో క్రేన్ కొక్కానికి ఉన్న తీగలు తెగిపోయాయి. దీంతో ఒక్కసారిగా తీగలు తెగిపోయి జారిపోయి నేలపై కప్లింగ్ పనులు చేస్తున్న ఇద్దరు కూలీలపై పడిపోవడంతో వారు మరణించారు. బీహార్‌రాష్ట్ర ఖతియార్ జిల్లాకు చెందిన బాద్దో మండల్(43) పశ్చిమబెంగాల్‌కు చెందిన అవిజిత్ ఘూష్ (22) ఈప్రమాదంలో మరణించారు. ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత అర్ధరాత్రి ఆప్రాంతాన్ని పరిశీలించి మృతదేవాలను తీసేందుకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టారు. నుజ్జునుజ్జుగా మారిన మృతదేహలను పోస్టుమార్టం కోసం తిరుపతి రుయాకు తరలించారు. పోస్టుమార్టం ఏర్పాట్లును చేసి వారి దేహలను బంధువులకు అప్పగించేందుకు కమిషనర్ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దిగ్భ్రాంతి చెందారు. ఎందుకంటే ఈసెగ్మెంట్ రైల్వే ట్రాక్‌పైన కాని, రైలు వెళుతున్న సమయంలో పడి ఉంటే అంతే సంగతి. దీనిపై విచారణ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా గురువారం శ్రీనివాససేతు పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎందుకంటే మృతదేవాలను తీయడానికి సిబ్బందికి చాల కష్టంగా మారింది. మరణించిన ఇద్దరు కార్మికులకు మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్ హరిత బాదిత కుటుంబాలకు సహాయం చేయడానికి ప్రభుత్వనికి సిఫార్సు చేశారు. ఒక్కొక్కరికి రూ 5లక్షలు ఇవ్వాలని కమిషనర్ ప్రతిపాదన పంపారు. మిగిలినది ఆఫ్కాన్ కంపెనీ సహాయం చేయనుంది.


నుజ్జునుజ్జు అయిన మృతదేహాలు

రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో మృతులకు 50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం డిమాండ్‌చేశారు. ఘటనకు కారకులైన కాంట్రాక్టర్‌పైనా, అధికారులపైనా కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

ఘటన దురదృష్టకరం :నవీన్

గరుడ వారధి సంఘటన దురదృష్టకరమని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. టిటిడి అధికారులు నిధులు కేటాయించి చేతులు దులుపుకోకుండా ఫ్లైఓవర్ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాడా? పనులు జరిగే సమయంలో భద్రతా చర్యలు చేపడుతున్నారా? పర్యవేక్షించాలన్నారు. షిఫ్ట్ పద్ధతిలో కార్మికులతో పనిచేయిస్తున్నారో లేదో పరిశీలించాలన్నారు. నెలాఖరుకల్లా పూర్తవ్వాలన్న కారణంగా కార్మికులపై ఒత్తిడి పెరిగిందని విమర్శించారు.

'విదేశీ విద్యాదీవెన'తో 13 మంది విద్యార్థులకు లబ్ధి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా నుండి జగనన్న విదేశీ విద్యాదీవెన కింద చదువుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రెండవ విడత జగనన్న విదేశీ విద్యా దీవెనకు సంబంధించి రెండవ విడత నిధులు బటన్‌నొక్కి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలకు జమచేసే కార్యక్రమం జరిగింది. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి శిక్షణా కలెక్టర్ వై.మేఘస్వరూప్, మేయర్ ఆముద, రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాలఏకిలి చైర్మన్ ఎంబి. కుమార్‌రాజా, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్పర్సన్ కేజే.శాంతి, స్త్రీ శిశ సంక్షేమశాఖ జడ్పీ మహిళాస్థాయి సంఘచైర్పర్సన్ భారతిలతో కలసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవిద్యార్థులు సైతం ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యాకోర్సులు అభ్యసించేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ. కోటి వరకు వందశాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.చిత్తూరు జిల్లా నుండి 13 మంది విద్యార్థులు విదేశాల్లో యూనివర్సిటీ లో చదువు తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం జిల్లా నుండి విదేశాల లో చదువుకొనే 13 మంది విద్యార్థులకు రెండవ విడతగా రూ.2,19,82,841 మెగా చెక్కును విదేశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసి సంక్షేమ, సాధికారత అధికారి రబ్బానీ బాషా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు కళ్లున్న కబోది

సీఎం రాయలసీమ ప్రాజెక్టుల పనులు చేపట్టారు: మంత్రి పెద్దిరెడ్డి



ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమలో తాగునీటి ప్రాజెక్టు పనులు చేపట్టారని ఇది చంద్రబాబుకు కనబడుట లేదా కళ్ళున్న కబోదిలా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో చైర్మన్ హలీంబాష ఆధ్వర్యంలో వార్డుబాట కార్యక్రమం మంత్రి పెద్దిరెడ్డి గురువారం నుంచి ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్ రాయలసీమ ద్రోహి అని చంద్రబాబు విమర్శించడంతో మంత్రి పెద్దిరెడ్డి దీనిపై ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ రాయలసీమ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే అన్ని ప్రాజెక్టు పనులను చేపట్టారన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జలయజ్ఞం ద్వారా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన సంఘటన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే తరహాలో నేడు సీఎం వైయస్ జగన్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో మూడు ప్రాజెక్టు నిర్మాణంలో ఉంటే వాటికి స్టే తెచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో కూడా చంద్రబాబు నీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. చంద్రబాబు చేసే విమర్శలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చంద్రబాబు చిత్తూరు జిల్లా అభివద్ధికి నిరోధకుడుగా నిలిచారన్నారు. సీఎం జగన్ సొంత నియోజకవర్గం నుండి ఈ ప్రాంతానికి నీరు ఇవ్వాలని నిర్ణయిస్తే చంద్రబాబు, వారు బంధువులు అంతా కలిసి సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారన్నారు. వారు కూడా రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడడం దురదష్టకరమన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో మొత్తం ఐదు రోజుల పాటు 31 వార్డుల్లో మంత్రి పర్యటించనున్నారు. ఈసందర్భంగా మంత్రి పలు ఆర్వో ప్లాంటులు, సిసి రోడ్లు ప్రారంభించారు. ప్రతి వార్డులో దాదాపు ప్రతి ఇంటిని సందర్శించిన మంత్రి దష్టికి వచ్చిన సమస్యలు అన్ని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఎంఆర్‌సి రెడ్డి, రాష్ట్ర జానపదకళ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ముడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పిటిసి, ఎంపీపీ, మాజీ మున్సిపల్ చైర్మన్ షరీఫ్ వర్ఫ్‌బోర్డ్ చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో సమస్యలపై స్పందించాలి



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఎన్జీవో సమస్యలపై స్పందించాలని జిల్లా ఎన్జీవోల సంఘ అధ్యక్షులు రాఘవులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయంలో తాలూకా ఎన్జీవోస్ కార్యవర్గ సమావేశం తాలూకా కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రాఘవులు మాట్లాడుతూ ఎన్జీవోస్‌కి పలు సమస్యలు ఏర్పడుతున్నాయని వాటిని పరిష్కరించేందుకే సంఘాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆగస్టు 21 ,22 విజయవాడలోరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి ఎన్జీవోస్ అందరూ హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షులు బాల, ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టిడిపి యువనేతలు



ప్రజాశక్తి- శాంతిపురం : మండలంలో తెలుగుదేశం పార్టీలో మాజీ తెలుగు యువత అధ్యక్షుడిగా కొనసాగిన వి.కేశవ, కెనమాకులపల్లి గ్రామపంచాయతీ గత స్థానిక సంస్థల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన జీ.రమేష్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. బుధవారం మంత్రి కుప్పం పర్యటనలో ఉండగా వారు ఇరువురు ఎంపీపీ కే.వసుంధర కోదండరెడ్డి, కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి.జయరాం, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నేతలు జగదీష్‌లతో కలిసి వెళ్లి మంత్రి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీలో చేరిన మాజీ టిడిపి యువత వి. కేశవ, జి రమేష్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంక్షేమ సేవాపథకాలు పారదర్శకంగా అందిస్తూ జనరంజక పాలన సాగిస్తున్నారని అందుకే తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అపరిశుభ్రత



ఆస్పత్రి బాత్ రూమ్‌లో ప్రత్యక్షమైన ప్రమాదకరమైన పాము

ప్రజాశక్తి - కార్వేటినగరం: ప్రభుత్వ ఆస్పత్రి (సీహెచ్సీ)లో పారిశుధ్యం లోపం ఏర్పడడంతో పాముల బెడద అధికంగా ఉంది. గురువారం వైద్యాధికారులు బాత్రూలోనే పట్టపగలే ప్రమాదకరమైన పాము ప్రత్యక్షం కావడంతో అక్కడున్న రోగులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ సందర్భంగా పలువురు రోగులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 50పడకల ఆస్పత్రిని మంజూరు చేయించారని, అయితే ప్రభుత్వలక్ష్యాన్ని వైద్యాధికారులు గాలికి వదిలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఆస్పత్రి ఆవరణం అడవిని తలపిస్తోందని అన్నారు. అందువల్లే ఆస్పత్రిలోకి ప్రమాదకరమైన పాములు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా గత పది రోజుల క్రితం పెద్దపాము వచ్చినట్లు రోగులు తెలిపారు. నిత్యం వైద్యం కోసం రోగులు రాకపోకలు సాగించే ప్రాంతంలో విషపురుగులు, పాములు సంచారం చేయడంతో రోగులు ఆస్పత్రికి రావడానికి సుముఖత చూపడం లేదంటున్నారు. ఇప్పటి వరకు జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసిన పాపానపోలేదని, ఇప్పటికైనా స్పందించి ఆస్పత్రిని సందర్శించి అడవిని తలపిస్తున్న ఆస్పత్రి ఆవరణంలో పారిశుధ్యాన్ని మెరుగు పచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు షేక్ మహమ్మద్ రియాన్ ఎంపిక



ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రంలోని సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న షేక్ మహమ్మద్ రియాన్ రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక అయినట్టు విద్యార్థి తండ్రి రియాజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా రోప్ స్కిప్పింగ్ ఎంపికపోటీలలో తమ కుమారుడు ప్రతిభ చాటి ఈనెల 29,30, 31వ తేదీలలో కర్నూలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు తెలిపారు. అండర్12 విభాగంలో సైక్లింగ్ స్టైల్ ఎండోరెన్స్ విభాగంలో ఎంపిక అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తెలియజేసినట్టు తెలిపారు.

మొహర్రం పండుగకు సిద్ధమవుతున్న పీర్ల చావళ్లు



ప్రజాశక్తి- సోమల: ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే మొహరం (పీర్ల పండుగ) కోసం పెద్దఉప్పరపల్లి, ఆవులపల్లి గ్రామాలలో పీర్లను అందంగా పుష్పాలతో అలంకరించి సిద్ధం చేస్తున్నారు. వారం రోజులుగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. శనివారం మొహరం పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో పీర్లను ప్రతిష్ఠించే చావిళ్ల వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలతో పరిసర ప్రాంతాలను అలంకరించారు.

పంచాయతీరాజ్ డీఈగా జయ చంద్రారెడ్డి



ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు డివిజన్ పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌గా జయ చంద్రారెడ్డి గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. గుడిపాల మండలంలో ఏఈగా బాధ్యతలు చేస్తున్న జయచంద్రారెడ్డికి ఉద్యోగోన్నతిపై గంగాధర నెల్లూరు డివిజన్‌కు డివిజనల్ ఇంజనీర్‌గా వచ్చారు. గతంలో ఇక్కడ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న దయాకర్ రెడ్డి ఉద్యోగోన్నతిపై రాజంపేటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బదిలీపై వెళ్లారు.

‘జగనన్న సురక్ష’తో నూతన అధ్యాయం





ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నూతన అధ్యాయానికి నాంది పలికిందని ఎంపీటీసీ పి.రాధికారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో కొటార్వేడు, గాజంకి గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను పేదల ఇంటికే తీసుకొచ్చారని అన్నారు. ఎంపీడీఓ మోహన మురళీ మాట్లాడుతూ ధరఖాస్తులు చేసుకున్న వారికి ఉచితంగా ధ్రువపత్రాలను అందించారు. సర్పంచ్లు ఆరోహరరెడ్డి, చిబ్బరెడ్డి, శీలారాణి, ఎంపీటీసీ విమల,ప్రత్యేక అధికారి త్రిశూల్, తహసీల్దార్ రవికుమార్, డీటీ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శులు వాణి, మనోగ్ని, సంచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: దళారీ వ్యవస్థకు తావు లేకుండా ప్రజలకు సంక్షేమఫలాలు అందిస్తున్నట్లు ఎంపీపీ అమరావతి తెలిపారు. గురువారం మండలంలోని తిమ్మాజిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ బెన్నిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమపథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి సులభతరంగా గ్రామ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఇప్పుడు వాలంటరీలే ఇంటి వద్దకు వచ్చి ప్రజలకు అవసరమైన సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్ దుర్గాప్రసాద్, సర్పంచ్ రేఖ, ఉప సర్పంచ్ భరత్, పంచాయతీ కార్యదర్శులు నూర్ అహ్మద్, సచివాలయ సిబ్బంది గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కడపనాతం పంచాయతీలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడపనాతంలో గురువారం హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా ,ఫైలేరియా, మెదడు వ్యాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కనుక ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఇంటిలోని నీటినిల్వలు ఉండే తొట్టెలు, డ్రమ్ములు, పాత్రలను వారానికి ఒకసారి కడిగి ఆరబెట్టి తిరిగి వాడాలని, ఫ్రైడే డ్రైడేగా పాటించాలని దోమతెరలు వాడాలని సూచించారు. పోషకాహారం తీసుకోవాలని తినేముందు చేతులు శుభ్రంగా కడగాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సుశీల, ఆశావర్కర్ కీర్తి పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 8వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా, ప్రోక్రాన్ 2 అణుపరీక్షలలో కీలకమైన, సంస్థాగతమైన, సాంకేతిక, రాజకీయపాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వివిధ రకాల కార్యక్రమాలను కరోనా సమయంలో నిర్వహించారని, మళ్లీ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షల నిర్వహించి పూర్తిస్థాయి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో 42 రకాల వైద్య పరీక్షలతో కూడిన మెగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నారని తిరుపతి రూరల్ మండలం మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణయ్య తెలిపారు. గురువారం మంగళం పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించారు. గురువారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో ముగింపు సమయానికి 963 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జి చిలమంద హరికృష్ణ, ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

తిరుమలేశ్వర్‌రెడ్డికి సుధీర్‌రెడ్డి నివాళులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఊరందూరు పంచాయతీలో నివాసముంటున్న తిరుమలేశ్వర్ రెడ్డి గురువారం మృతిచెందారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు టౌన్, పాతభజన గుడివీధి, కొంగారెడ్డిపల్లి నివాసముంటున్న పి.సంతోష్ (24) గురువాం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడు సంతోష్ తండ్రి పళని ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. సంతోష్ స్నేహితులతో కలిసి వ్యసనాలకు బానిసై తరచూ ఇంట్లో గొడవ పడుతూ ఉండేవాడు. తల్లిదండ్రులు మందలించారు. జీవితంపై విరక్తి చెందిన సంతోష్ గురువారం ఇంటిలోఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించాడు. చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సంక్షేమ సారథి జగనన్నను ఆశీర్వదించండి



ప్రజాశక్తి- శాంతిపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తమ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ కేఆర్జే భరత్ కోరారు. గురువారం ఆయన మండల పరిధిలోని 121పెద్దూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందని, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ భరత్ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి అక్కడి సిబ్బంది హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో ఏఎస్.హేమామాలిని సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్సీకి పేరుపేరునా పరిచయం చేశారు. పాతబడిపోయిన గ్రామ సచివాలయ భవనం వర్షం వస్తే ఉరుస్తుందని సర్పంచ్ ఏజీ వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ భరత్‌కు విన్నవించగా భవన మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ సూచించారు. జడ్పీటిసి ఎస్.శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, 121 పెద్దూరు, పంచాయతీ సర్పంచ్ ఏజీ వెంకట్రామిరెడ్డి, కోనేరు కుప్పం సర్పంచ్ జ్యోతి రామకష్ణ రెడ్డి, ఎంపీటీసీలు రవికుమార్, ఈశ్వరమ్మ రమేష్, కార్పొరేషన్ల డైరెక్టర్లు నాగభూషణమ్మ సుబ్బరాజు, విశాలాక్షి సుకుమార్, నాగమ్మ చెంగప్ప, రెస్కో డైరెక్టర్ ఎన్.రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీఈఎస్ ఆసుపత్రిలో క్లిష్టమైన అరుదైన శస్త్ర చికిత్స



ప్రజాశక్తి-గుడిపల్లి: పీఈఎస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈనెల 20వ తేదీ వికోట మండలం కొదవగడ్డ గ్రామానికి చెందిన సుమారు 31 సంవత్సరాలు వయసు గల రమేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడటంతో రాత్రి సుమారు 8 గంటల సమయంలో పీఈఎస్ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగంకి రావడం జరిగింది. ఇతనికి పరీక్షించిన ఎమర్జెన్సీ వైద్యులు అతని ముఖం రెండు భాగాలుగా చీలిపోయినట్లు ముఖంలోని రక్తనాళాలు, కండరాలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఇందుకు ప్లాస్టిక్ సర్జరీ మత్తు వైద్యులు పర్యవేక్షణ అవసరమని ఇది కష్టంతో కూడిన వైద్యం అని పేషంట్ కుటుంబానికి తెలియజేయగా వారు అందుకు సంబంధించిన ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అడ్మిట్ చేసి ఎమర్జెన్సీ ఆపరేషన్ నిర్వహించినట్లు ఆస్పత్రి యజమాన్యం తెలిపింది. ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు డాక్టర్ ప్రమోద్, దాక్షిణ్య, మత్తు వైద్యడాక్టర్ బషీర్ బందంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రస్తుతం పేషెంట్ పూర్తిగా కోలుకొని పూర్తిస్థితికి వచ్చినట్లు ఇతనికి ఎలాంటి ఇబ్బందులు లేనందున గురువారం డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. అనంతరం పేషెంట్ కుటుంబం వైద్యబందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

‘కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదు’



ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: తాను ప్రజాసేవ చేయడానికి వచ్చానని, దోచుకోవడానికి రాలేదని.. నారాయణస్వామి భయపెడితే తాను భయపడే రకం కాదని, టిడిపి కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. గురువారం మండలం ఎస్ఎల్‌వి కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ థామస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నాయకుల ఉత్సాహం చూస్తుంటే ఇప్పుడే తాను ఎమ్మెల్యేగా 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిచినట్లు ఉన్నదని అన్నారు. రాష్ట్ర నాయకులు చిట్టిబాబు నాయుడు, జయశంకర్ నాయుడు బోడపాటి లోకనాథ నాయుడు, రాజశేఖర్ నాయుడు, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్, సిద్దయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు విమర్శలు మాని.. అభివృద్ధికి సహకరించండి



ప్రజాశక్తి–పెద్దపంజాణి: రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు విమర్శలు మాని రాష్ట్ర అభివద్ధికి సహకరించాలని అని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మండలంలోని రాజుపల్లి సచివాలయ పరిధిలోని మదనపల్లి పంచాయతీలో స్థానిక సర్పంచ్ నాగలక్ష్మి రమేష్ ఆధ్వర్యంలో సోన్నేపల్లి, చీమనపల్లి, చింతలపల్లి, మాధనపల్లి, కత్తార్లపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈకార్యక్రమంలో 468 గహాలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మ కీర్తి, కన్వీనర్ బాగారెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పథ్వి నాథ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రదేశాల్లో స్వచ్ఛందంగా మహిళలు మొక్కలు నాటాలని జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అన్ని ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: నాచుకుప్పం ఎంపియుపి పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గురువారం ఎంఈఓ సాయిలీల, ఎంఈవో–2 సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. పాతపేట ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, వెంగంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు శశికుమార్, మధు, దౌలత్ సాహెబ్, సుల్తానా, సిఆర్‌పిలు అంజలి, రామచంద్ర పాల్గొన్నారు.

ఏపీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి- నగరి: మణిపూర్‌లో గత మూడునెలలుగా మహిళలు పైన జరుగుతున్న అత్యాచారాలు, మానభంగాలు హత్యలు గురువారం ఏపీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ దాడులను వెంటనే ఆపి ఎస్సీ మహిళలను మానభంగాలకు గురికాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగు దాడులను ఇంకా ఏరాష్ట్రంలో జరగకుండా ఉండే విధంగా వారికి శిక్ష పడాలని అన్నారు. ఏపీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పురచి శేఖర్, రమేష్, స్టీఫెన్, మునుస్వామి, రాము, మణి, చిట్టిబాబు, పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు.. ఎన్‌సీసీ

ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థులలో పట్టుదల, క్రమశిక్షణ నేర్పించడంలో ఎన్‌సీసీ ఎల్లప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని ఎన్‌సీసీ ప్రధాన కేంద్రాన్ని గురువారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి.మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పాఠశాల చదివే రోజుల్లో ఎన్‌సీసీలో చేరాలని ఎంతో ఆశగా ఉండేవాడని.. దేవుడి దయతో ప్రస్తుతం ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతానికి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గా రావడం జరిగిందన్నారు. విద్యార్థులను చదువు సంస్కారంతోపాటు సంస్కతి, సంప్రదాయాలపై మంచి భావం కలిగి, భవిష్యత్తులో ఉన్నతంగా రాణించేందుకు ఎన్‌సీసీ విభాగం కషి చేస్తుందని, వారు ప్రత్యేకంగా ఆర్మీ ఉద్యోగంలోనే పనిచేయాల్సిన అవసరం లేదని, జీవితంలో ఎక్కడ పనిచేస్తున్న నీతి, నిజాయితీగా పనిచేసే అవకాశం.. గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల శ్రీసిటీ సందర్శన



ప్రజాశక్తి-వరదయ్యపాలెం: రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎ.రవిశంకర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఇంటెలిజెన్స్) బి.సత్య యేసుబాబు గురువారం శ్రీసిటీని సందర్శించారు. ఫైర్ సేఫ్టీ వ్యవస్థల ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం స్థానిక బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సమీక్షా సమావేశంలో పాల్గొని పరిశ్రమల ప్రతినిధులతో పలు భద్రతా అంశాలపై చర్చించారు.

నిరుపేదలకు అన్నదానం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పట్టణంలోని కొండ మిట్టలో నివాసం ఉంటున్న పురం ధర్మయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక బేరివారి మండపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శరవణ ముఖ్యఅతిథిగా విచ్చేసి నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భీమయ్య, అర్జున, వెంకటేష్ ముని రెడ్డి, రాజశేఖర్, ధనమ్మ, సుజాత అమ్ములు, దేవి తదితరులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలును ఆపండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం వందేభారత్ రైలుతోపాటు కేరళ ఎక్స్‌ప్రెస్, శబరి ఎక్స్‌ప్రెస్, గూడూరు ప్యాసింజర్, గుంటూరు ప్యాసింజర్ రైళ్లను ఆపాలని రైల్వే బోర్డు సభ్యుడు ఐతా మురళీకష్ణ రైల్వే అధికారులకు విన్నవించారు. గురువారం గుంతకల్లు డివిజన్లో సదరన్ సెంట్రల్ రైల్వే 155 డిఆర్ యూసిసి సమావేశం జరిగింది. డీఆర్ఎం మనీష్ అగర్వాల్, ఎస్ఆర్డీసీఎం మనోజ్ కుమార్, ఏడీఆర్ఎం సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకష్ణ శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ సమస్యలు, రైలు ఆగాల్సిన ఆవశ్యకతను ఉన్నతాధికారులకు వివరించారు.

ఓటర్ల పరిశీలన నిష్పక్షపాతంగా ఉండాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా బీఎల్‌వోలు ఓటర్ల జాబితా పరిశీలనను నిష్పక్షపాతంగా నిర్వహించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ గురువారం డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ ఎలాగైనా గెలవాలని ఒకే ఇంటి నంబర్‌తో దొంగ ఓట్లను భారీగా చేర్పించడం, జనసేన పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించడం లాంటి అక్రమాలకు పాల్పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైసీపీ నాయకులు అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పదేపదే 175కి 175 స్థానాలు సాధిస్తామని చెప్పడం వెనుక ఉన్న అసలైన మతలబు ఇదేనేమో అని అన్నారు. వాలంటీర్లను అడ్డం పెట్టుకుని దొంగ ఓట్లు నమోదు చేయించేందుకు వైసీపీ నాయకులు చేసిన ప్రయత్నాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఓటర్ల మార్పులు చేర్పుల్లో బీఎల్‌వోలు అవకతవకులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

‘తెదేపాతోనే మహిళా సంక్షేమం’



ప్రజాశక్తి- పలమనేరు: తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళా సంక్షేమం సాధ్యమని మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి సతీమణి రేణుకారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న మహాశక్తి ప్రచారరథాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కషి చేసే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. వరలక్ష్మమ్మ, ప్రమీల, గీతా, రత్నమ్మ, పర్వీన్, నాగభూషణమ్మ పాల్గొన్నారు.